www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar

కరీంనగర్ | సంపుటి : 02 | సంచిక : 301 | బుధవారం | 30 ఏప్రిల్, 2025

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681




## కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

### ఇంటిలిజెన్స్ హెచ్చరికలు

పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది.

02

## నేడు టెన్త్ ఫలితాలు

మధ్యాహ్నం 1 గంటలకు మహూర్తం

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల

ఈసారి గ్రేడ్‌లతో పాటు మార్కులు



02



## నలుగురు ముష్కరుల్లో ఒకడి గుర్తింపు

- షహీమ్ మూసా పారా కమెండాగా గుర్తింపు
- లష్కరే తోయిబాతో చేతులు కలిపి దాడికి కుట్ర

03

## ఆర్టీసీలో సమ్మె సైరన్



- 7వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు నిర్ణయం

03



## మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

- లోటుపాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు
- చారిత్రక ప్రాంతాల సందర్శనకు ఏర్పాటు చేయండి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి



**ప్రజానావ, హైదరాబాద్ :** మిస్ వరల్డ్ పోటీలను కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో

మిగతా 2 లో

## స్పైవేర్ వినియోగిస్తే తప్పేముంది?

- పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు
- దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటి?
- పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు
- పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి

04




దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్ప లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పలేదని కోర్టు స్పష్టంచేసింది.

## నేడు కేబినేట్ భేటీ

- పహల్గాం ఘటన.. పరిణామాలపై చర్చ
- భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్

04



## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం




- కేంద్రం నివేదికను తప్పపట్టడం దుర్మార్గం
- సొంత నిర్ణయాలతో లక్షకోట్లు నీటిపాలు
- సిగ్గుఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా
- బీఆర్ఎస్ తీరుపై మంత్రి ఉత్తమ్ ఫైర్

02



02

## పర్యాటకరంగంలో బలమైన పునాది వేశా

- మరోమారు ట్వీట్ చేసిన స్మితా సబర్వాల్

## పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ తీరు

- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు
- పాక్ నేతలు రీట్వీట్ దేనికి సందేశం
- మండిపడ్డ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

03





## తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

- ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు
- మంత్రి సీతక్క వెల్లడి

02

## మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

- 1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం

03



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.






## కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** జమ్ముకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత భద్రతా బలగాలు ఉగ్రవాదులను అంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంటెలిజన్స్ చేసిన ఓ హెచ్చరిక మరింత భయాందోళనకు గురి చేస్తోంది. పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. దీంతో పబ్లిక్ మార్కులు, గార్డెన్లు ఇతర పర్యటక ప్రదేశాలు మూతబడ్డాయి. అయితే ఇవి మళ్లీ ఎప్పుడు తిరిగి తెరుచుకుంటాయనే విషయంలో స్పష్టత లేదు. ఇంటెలిజన్స్ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు.

## నేడు టెన్త్ ఫలితాలు విడుదల

**ప్రజానావ, హైదరాబాద్ :** తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మెమోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసివేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టులవారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు. చివరగా విద్యార్థి పాసయ్యారా? ఫెయిల్ అయ్యారా? అనేది వివరంగా ఇస్తారు. ఇంకా బోధనేతర కార్యక్రమంలో స్టూడెంట్స్‌కు గ్రేడ్లు ఇస్తారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రిస్తారు.

## పర్యాటక రంగంలో బలమైన పునాది వేశా: స్మితా



**ప్రజానావ, హైదరాబాద్ :** ఇటీవల బదిలీ వేటుకు గురైన ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ మరో సంచలన ట్వీట్ చేశారు. భగవద్గీతలోని 'కర్మణ్యే వాధికారస్తే, మా ఫలేషు కదాచన' శ్లోకంతో ప్రారంభించి.. 'పర్యాటకంలో 4 నెలలు పనిచేశా. నా వంతు కృషి చేశాను!. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 25-30 పర్యాటక విధానాన్ని తీసుకువచ్చాను. ఇది రాష్ట్రానికి మొదటిసారి. నిర్లక్ష్యం చేయబడిన పర్యాటక ప్రాంతాలకు దిశను చూపేందుకు, పెట్టుబడులను ఆకర్షించేందుకు ఒక బలమైన పునాదిని సృష్టిస్తుంది. పర్యాటక శాఖ పని శైలిని పునరుద్ధరించాను. జవాబుదారీతనాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నించాను. లాజిస్టిక్స్ అండ్ ప్రణాళికకు పునాది వేశాను. ప్రపంచవ్యాప్త కార్యక్రమం కోసం.. ఇది కచ్చితంగా మరిన్నింటికి తలుపులు తెరుస్తుంది' అని స్మితా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా, ప్రస్తుతం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న స్మితా సబర్వాల్ పై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు- వేసింది. ఆమెను ఫైనాన్స్ కమిషన్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఉగ్రదాడి అనంతర పరిస్థితులు

**హోంమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్నత సమీక్ష**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలు, భద్రతపై సమీక్షించేందుకు హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. దీనికి హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్), బోర్డర్ సెక్యూరిటీ- ఫోర్స్ (బీఎస్ఎఫ్), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్), సహస్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ), ఇండో-టిబిటెన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ), నేషనల్ సెక్యూరిటీ-గార్డ్ (ఎన్ఎస్‌జీ), అసోం రైఫిల్స్ డైరెక్టర్ జనరల్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులు అత్యంత పాశవికంగా 26 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకోవడంతో జమ్మూకశ్మీర్ అంతటా కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లు ఉధృతం చేశారు. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్లు, బలగాల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించేందుకు ఎంహెచ్ఏలో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల వివరాలను గోప్యంగా ఉంచుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. జమ్మూకశ్మీర్‌లో కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ నడుస్తున్నందున ఈ సమయంలో సున్నితమైన అంశాలను వెల్లడించలేమని అంటున్నారు.

## గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

**ప్రజానావ, గద్వాల:** జోగుళాంబ గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలో నర్సింగ్ విద్యార్థులను బోలేరా వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఐదుగురు విద్యార్థినులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడని వారిని గద్వాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. నర్సింగ్ కాలేజ్ నుంచి హాస్టల్ కు వెళ్లే క్రమంలో బస్ పాయింట్ దగ్గర ఆగినప్పుడు ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. గద్వాల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు నర్సింగ్ విద్యార్థిణులు మృతి చెందడం పట్ల ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆవేదన వ్యక్తం చేశారు.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

**బీఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్**




**ప్రజానావ, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్‌డీఎస్ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమిషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80 వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిన కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్‌డీఎస్ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.

# ప్రధాని నివాసంలో మరోమారు అత్యున్నత సమావేశం

**హాజరైన రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గతవారంలో 26 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్న ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం తన నివాసంలో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. పరిస్థితిని సమీక్షించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. త్రివిధ దళాధిపతులు జనరల్ ఉపేంద్ర ద్వివేది (ఆర్మీ), అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి (నేవీ), అమర్ ప్రీత్ సింగ్ (ఎయిర్‌ఫోర్స్) సైతం హాజరయ్యారు.జాతీయ భద్రతాంశాలపై విధాన నిర్ణయాలు తీసుకునే కేబినెట్ భద్రతా వ్యవహారాల కమిటీ- బుధవారంనాడు కీలక సమావేశం జరుపనుంది. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించనున్నారు. ఈ కీలక సమావేశానికి ముందుగానే మోదీ నివాసంలో త్రివిధ దళాధిపతులు, అజిత్ దోవల్ తదితరులు మంగళవారం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై ప్రధానమంత్రికి సోమవారంనాడు సుమారు 40 నిమిషాల పాటు- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధానమంత్రికి వివరించారు.మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తీసుకుంటు-న్న చర్యలు, భద్రతపై సమీక్షించేందుకు హోం మంత్రిత్వ శాఖకార్యాలయంలో మంగళవారం సాయంత్రం అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. దీనికి హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించారు.



# తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

**ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు: సీతక్క**

**ప్రజానావ, వరంగల్:** ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటున్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు-చేస్తున్నట్లు- సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు-తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీ-వల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# నేడు విజయవాడకు సీఎం

**దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు**

**పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్**

**ప్రజానావ, హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించనున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి..కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్ రెడ్డి.. దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు.. ఆ తర్వాత పార్టీ మారి.. తెలంగాణ సీఎం అయినా.. వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది.. దీంతో, మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి హాజరుకాబోతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఇక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ వివాహానికి హాజరు అయ్యే అవకాశం ఉండడంతో.. పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం లేకపోలేదు..

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
బుధవారం 30 ఏప్రిల్ 2025 కరీంనగర్


# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు



- సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు
- పాక్ నేతలు రీట్వీట్ దేనికి సందేశం
- మండిపడ్డ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్ :** పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు

## ముగ్గురు కార్మికుల దుర్మరణం



**ప్రజానావ, యాదాద్రి భువనగిరి:** జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. మోటకొండూరు మండలం కాటేపల్లి వద్ద ఉన్న ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి భవనం కుప్పకూలి పోయింది. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని అక్కడకు చేరుకొని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మోటకొండూరు మండలంలోని ప్రీమియర్ ఎక్స్ ఎ÷-లోజివ్ కంపెనీలో పేలుడు సంభవించింది. పేలుడు ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పేలుడు ధాటికి భవనం కుప్పకూలిపోయింది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న నలుగురు కార్మికులు గాయపడ్డారు. మరో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు.. ఘటనా స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాల కింద ఇద్దరి మృతదేహాలు ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జేసీబీ సహాయంతో శిథిలాల్లో చిక్కుకున్న వారికోసం గాలింపు చేపట్టారు. కార్మికుల మృతితో గ్రామస్తులు కంపెనీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ లోపలికి చొచ్చుకెళ్లేందుకు యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో గ్రామస్తుల వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

## రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం

## భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి



**ప్రజానావ, వరంగల్:** దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు. భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్థకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

# నలుగురు ముష్కరుల్లో ఒకడి గుర్తింపు

- షహిమ్ మూసా పారా కమెండాగా గుర్తింపు
- లష్కరే తోయిబాతో చేతులు కలిపి దాడికికుట్ర



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీంతో పాక్ సైన్యం కనుసన్నల్లోనే దాడులు జరుగుతున్నాయని రుజువయ్యింది. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడిం చాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు పేర్కొన్నాయి. ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను ఇప్పటికే భారత సైన్యం అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. దీనిని బట్టి పాక్ కుతంత్రాలను గమనించవచ్చు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని దర్యాప్తు బృందానికి చెందిన ఓ అధికారి పత్రికలకు వెల్లడించారు. ఈనేపథ్యంలో ఉగ్రవాదులకు, పాక్ సైన్యానికి మధ్య ఉన్న సంబంధాలను ఇది తెలియజేస్తోందన్నారు. పాక్ పారా కమాండోలు అత్యాధునిక శిక్షణ పొందుతున్నారు. వీరు సంప్రదా యేతర యుద్ధతంత్రం, కోవర్ట్ ఆపరేషన్లలో దిట్టలు. శిక్షణలో వీరిని మానసికంగా.. శారీరకంగా బలోపేతం చేస్తారు. దీంతోపాటు- యుద్ధరంగంలో ఎత్తుగడలు కూడా నేర్పిస్తారు. వీరు అత్యాధునిక ఆయుధాల వినియోగంలోను, నేరుగా చేతులతో పోరాడటంలోను నిపుణులు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో కొందరు గతంలో గగన్‌నగర్, గదర్‌బాల్ అడవుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఒక డాక్టర్‌ను, ఇద్దరు సైనిక పోర్టర్లను హత్య చేసిన ఘటనల్లో పాల్గొన్నారు. మూసా మాత్రం ఈ మూడు దాడుల్లోను పాల్గొన్నాడు. ఇక జునైద్‌భట్, అర్బాజ్ మిర్ కూడా పాక్‌లో శిక్షణ పొందినట్లు- గుర్తించారు. పహల్గాంకు చేరుకునేందుకు దాదాపు 22 గంటల పాటు టెక్కింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ప్రణాళికను అమలుచేసేందుకు కోకెర్నాగ్ అడవుల నుంచి బైసరన్ లోయ వరకు కాలి నడకన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయమే ఉగ్రమూకకు సైనిక శిక్షణ లభించిన అంశాన్ని తెలియ జేస్తోంది. ఇప్పటికే ఈ మూకను భారత సైన్యం వేటాడుతోంది. నాలుగుసార్లు త్రుటిలో వారు భద్రతా దళాల నుంచి తప్పించుకొన్నారు. మరికొన్ని రోజుల్లో దొరకవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో వారిని కనుగొనేందుకు అడవుల్లో గాలిస్తున్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత భారత భద్రతా బలగాలు అప్రమత్త మయ్యాయి. ముష్కరులను పట్టుకునేందుకు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు, సమాచారం అందడంతో వాటి ఆధారంగా.. ఉగ్రవాదులను గుర్తించడానికి విచారణను వేగవంతం చేసింది. ఇందులోభాగంగా ఉగ్రదాడి ప్రదేశంలో సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో ఉన్న పర్యాటకులు, స్థానిక ప్రజలను ప్రశ్నిస్తున్నారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో కశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. పహల్గాం దాడి అనంతరం కశ్మీరీ లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను సైన్యం పేల్చేస్తుండడంతో దానికి ప్రతీకారంగా వారు పెద్దఎత్తున దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు- తమకు సమాచారం అందిందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని..ఎవరైనా అనుమానాస్పదం గా కనిపిస్తే భద్రతా బలగాలకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. దీంతో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కశ్మీర్‌లోని ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్ దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన పర్యాటక ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించాయి. ఏప్రిల్ 22న పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో అక్కడినుంచి పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో తరలించి.. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం మళ్లీ పర్యాటకులు కశ్మీర్‌కు వస్తున్న నేపథ్యంలో నిఘా వర్గాలు తాజా హెచ్చరికలు చేశాయి.

# మరోమారు నగరంలో డ్రగ్స్ కలకలం

## రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం

**ప్రజానావ, హైదరాబాద్ :** డ్రగ్స్ యువత జీవితాలను చిత్తు చేస్తోంది. మాదకద్రవ్యాల కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్, నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టు-బడ్డాయి. రూ. 1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. నగర అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.. హైదరాబాద్ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్,నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. వినియోగదారులు పేడ్లర్లుగా మారుతున్నారన్నారు. నల్లకుంటలో దాడులు నిర్వహించి డ్రగ్ పేడ్లర్ హర్షవర్ధన్, సప్లయ్ కం పేడ్లర్ శ్రీనివాస రాహుల్ లోకల్ పేడ్లర్స్ అభిషేక్, దవల్ ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డార్క్ వెబ్ ద్వారా పరిచయాలు పెంచుకుని పేడ్లర్ గా అభిషేక్ మారాడని వెల్లడించారు. హర్షవర్ధన్ ప్రధాన అంతర్రాష్ట్ర పెడ్లర్ అని తెలిపారు. 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా( ఓజి కుష్), 44రాఉ బోట్స్, 10వేల రూపాయలు క్యాష్, 6మొబైల్స్, 2ద్విచక్ర వాహనాలు, పార్కింగ్ మెటీ-రియల్స్ సీజ్ చేసామని తెలిపారు. మొత్తం పట్టు-బడ్డ డ్రగ్ వాల్యూ 1.40కోట్లు- ఉంటుందని వెల్లడించారు. స్నాప్ చాట్, వివిధ యాప్స్ ద్వారా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నారు. చదువుకున్న యువత ఎక్కువగా మత్తుపదార్థాలకు అలవాటు- పడుతున్నారు.. పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు.

### మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నాం..

### పోలీసులు కంట్రోల్ చేస్తున్నారు..

ఒక్కో రోజే 10లక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సక్షన్ యాప్ ద్వారా బదిలీ చేసాడు.. డిటిడిసి కొరియర్ ద్వారా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు.. ఇందులో హవాలా ఆపరేటర్స్, క్రిప్టో కరెన్సీ ప్రమేయం ఉంది. నిందితుడు హర్షవర్దన్ శ్రీవాస్తవ జబల్పూర్, మధ్యప్రదేశ్ లో ఉంటాడు.. డబ్బు అవసరమయ్యే వ్యాపారాన్ని ప్రారంభించాడు.. సులభంగా డబ్బు సంపాదించాలని టార్గెట్ పెట్టుకున్నాడు.. ।ష కమ్యూనిటీ ద్వారా డ్రగ్‌ని ఎలా సేకరించాలి సరఫరా చేయాలో నేర్చుకున్నాడు అని సీపీ తెలిపారు.

# ఆర్టీసీలో సమ్మె సైరన్

## 7వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు నిర్ణయం

**ప్రజానావ, హైదరాబాద్ :** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్ధం అయ్యింది. ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టిసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

# కర్రెగుట్ట చుట్టూ మందుపాతరలు

## ఆచితూచి అడుగేస్తున్న బలగాలు



**ప్రజానావ, ములుగు:** తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఎనిమిది రోజులుగా కేంద్ర బలగాలు కర్రెగుట్ట అడవులను తమ ఆధీనంలోకి తీసుకొని మావోయిస్టుల కోసం అన్వేషిస్తున్నాయి. వేలాది కేంద్ర బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను నిరంతరంగా చేపడుతున్నాయి. సుమారు వెయ్యి మంది మావోయిస్టులు కర్రెగుట్టల్లోని సొరంగాలలో ఉన్నారనే సమాచారం మేరకు కూంబింగ్ బలగాలు ఆ దిశగా వేట కొనసాగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారని చత్తీస్‌గఢ్ పోలీసులు ధ్రువీకరించారు. అయితే, కర్రెగుట్టల చుట్టూ మావోయిస్టులు భారీగా మందుపాతరలు అమర్చడంతో కూంబింగ్ ఆపరేషన్ ఆలస్యమవుతోందని తెలుస్తోంది. మావోయిస్టులు అమర్చిన సుమారు 100కు పైగా బాంబులను కేంద్ర బలగాలు నిర్వీర్యం చేసినట్లు- సమాచారం. మావో యిస్టులు బీరు బాంబులను సైతం అమర్చగా వాటిని చూసిన కేంద్ర బలగాలు ఆశ్చర్యం వ్యక్తం పరుస్తున్నట్లు- తెలుస్తోంది. కర్రెగుట్టల్లో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నట్లు- జోరుగా ప్రచారం జరుగుతుండటంతో కేంద్ర బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను మరింత ముమ్మరం చేశాయి. ఇదిలా ఉండగా కర్రెగుట్టల్లో కూంబింగ్ ఆపాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశాయి.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..




## సంపాదకీయం



# పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి!

ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ధి రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషీమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు– పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్ఛిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమాన వీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

# స్పైవేర్ వినియోగిస్తే తప్పేముంది?

- పెగాసస్ వ్యవహారంపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు
- దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పేంటని ప్రశ్న
- పహల్గాం దాడులతో పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు
- పెగాసస్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం వెల్లడి




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:** దాదాపు నాలుగేళ్ల క్రితం దేశ రాజకీయాలను కుదిపేసిన పెగాసస్ వ్యవహారం పై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. దేశ వ్యతిరేక శక్తుల కోసం ఉపయోగిస్తే తప్పు లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ స్పైవేర్‌ను వినియోగించి దేశంలోని పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖులపై నిఘా పెట్టారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. జాతీయ భద్రతా ప్రయోజనాల కోసం ఓ దేశం స్పైవేర్‌ను కలిగి ఉండటం తప్పులేదని కోర్టు స్పష్టంచేసింది. అయితే, అది ఎలా, ఎవరిపై ఉపయోగించారన్న దాని గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. పెగాసస్ ఆరోపణలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ.. ప్రస్తుతం మన దేశం ఎలాంటి పరిస్థితిలో ఉందో అందరికీ తెలుసు. మనం అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఇక, సాంకేతిక బృందం నివేదిక గురించి మాట్లాడుతూ.. దేశ భద్రత, సార్వభౌమత్వానికి సంబంధించిన నివేదికను బహిర్గతం చేయడం సరికాదు. ఒకవేళ ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు దాని గురించి తెలుసుకోవాలనుకుంటే.. వారికి సమాచారం అందిస్తాం. అంతేగానీ.. వీధుల్లో చర్చించుకునే ఓ డాక్యుమెంట్‌గా ఈ నివేదిక మారకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈసందర్భంగా పిటిషన్ తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. పెగాసస్ స్పైవేర్‌ను ఉపయోగిస్తోందా? లేదా అన్న విషయాన్ని కేంద్రం స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేగాక, ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపి సాంకేతిక నిపుణుల బృందం నివేదిక కోసం సర్వోన్నత న్యాయస్థానం గతంలో ఆదేశించిందని, ఇప్పటివరకూ ఆ నివేదిక అందలేదని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దాన్ని వెంటనే బహిర్గతం చేయాలని కోరారు. దీనికి ధర్మాసనం బదులిస్తూ.. దేశం స్పైవేర్‌ను వినియోగిస్తే గనుక అందులో తప్పేముంది. అయితే, దాన్ని ఎవరిపైన ఉపయోగిస్తున్నారన్నదే ఇక్కడ ప్రశ్న. పౌర సమాజంపై కాకుండా.. దేశ వ్యతిరేక శక్తులపై దీన్ని వినియోగిస్తే గనుక అందులో ఏ తప్పు లేదు. దేశ భద్రత విషయంలో రాజీపడకూడదు. ఒకవేళ సామాన్య పౌరులపై ఉపయోగిస్తే గనుక దాని గురించి మేం దర్యాప్తు జరిపిస్తాం. ఉగ్రవాదులు గోప్యత హక్కును కోరకూడదు. అయితే, సామాన్య పౌరుల గోప్యతకు మేం తప్పకుండా రక్షణ కల్పిస్తామని స్పష్టంచేసింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్‌వో గ్రూప్ అనే సంస్థ 'పెగాసస్' స్పైవేర్‌ని అభివృద్ధి చేసింది. నిఘా కార్యకలాపాల కోసం ఈ స్పైవేర్‌ను ఎన్ఎస్‌వో పలు ప్రభుత్వాలు, ప్రభుత్వ అధీనంలో పనిచేసే సంస్థలకు విక్రయిస్తుంటు–ంది. అయితే, ఈ పెగాసస్‌ను ఉపయోగించి పాత్రికేయులు, పౌరసమాజ ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారంటూ 2021లో ఓ అంతర్జాతీయ పత్రిక సంచలన కథనం ప్రచురించింది. భారత్ నుంచి 300 మంది ఫోన్లు హ్యాక్ అయినట్లు– పేర్కొంది. వీరిలో రాజకీయ ప్రముఖులు కూడా ఉన్నట్లు– తెలిపింది. దీంతో ఈ వివాదం దేశ రాజకీయాలను కుదిపేసింది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పెగాసస్‌పై విచారణకు ఆదేశించిన సుప్రీం.. ముగ్గురు సభ్యులతో స్వతంత్ర నిపుణుల కమిటీని నియమించింది. ఆ కమిటీ– నివేదిక రూపొందించింది.

# నేడు కేబినేట్ భద్రతా వ్యవహారాల భేటీ

- పహల్గామ్ ఘటన.. పరిణామాలపై చర్చ
- భారత్ గగనతలంపై పాక్‌కు నిషేధం విధించే ఛాన్స్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత మరోమారు కేబినెట్ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. బుధవారం ఉదయం 11.00 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఏప్రిల్ 23న సమావేశమైన భద్రతా వ్యవహారాల కేబినెట్ పుల్వామా దాడిని ఖండించింది. సిసిఎస్ సమావేశం అనంతరం భారత్ పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల తగ్గింపుతో పాటు పలు చర్యలను చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దాడికి అనంతర పరిణామాలను కేబినేట్ చర్చించనుంది. అలాగే ఏదైనా ముఖ్య నిర్ణయాలపైనా చర్చించే అవకాశం ఉంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోకేంద్ర ప్రభుత్వం వరుసగా కీలక భేటీలు నిర్వహిస్తోంది. దేశ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునే క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ బుధవారం సమావేశం కానుంది. దీనికి ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షత వహించనున్నారు. ఘటన జరిగిన వెంటనే ఈ కమిటీ ఒకసారి భేటీ అయిన సంగతి తెలిసిందే. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన తొలిసారి గత బుధవారం దిల్లీలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నరమేధానికి పాల్పడిన ముష్కరులను శిక్షించడంతో పాటు వారిని ఎగదోస్తున్న శక్తులనూ బాధ్యులుగా నిలబెడతామంటూ పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని వీడే వరకూ పాక్ పట్ల కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. దౌత్య సంబంధాల స్థాయినీ తగ్గించింది. సింధూ జలాల ఒప్పందం అమలును తక్షణమే నిలిపివేసింది. మరోవైపు సోమవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయిన సంగతి తెలిసిందే. పహల్గాంలో పరిస్థితులతో పాటు– భద్రతా సన్నద్ధతపై సైన్యం తీసుకున్న నిర్ణయాలను ఆయనకు వివరించారు. దాదాపు 40 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్–పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. తమపై ఆంక్షలు విధించిందనే అక్కసుతో భారత్‌పై పాకిస్థాన్ విషం చిమ్మింది. తమ గగనతలంపై మన దేశ విమానాల రాకపోకలపై నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో న్యూదిల్లీ కూడా దీనిపై ప్రతీకార చర్యలకు సిద్ధమైనట్లు– తెలుస్తోంది. పాక్ విమానయాన సంస్థలకు మన గగనతలాన్ని మూసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక, పాకిస్థానీ నౌకలు కూడా భారత పోర్టుల్లోకి రాకుండా నిషేధం విధించనున్నట్లు– తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలో ఉంది. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఒకవేళ దీనిపై భారత్ నిర్ణయం తీసుకుంటే.. అది పాక్ ఎయిర్‌లైన్లపై పెను ప్రభావం చూపించే అవకాశం ఉంది. పాక్ విమానాలు కౌలాలంపూర్ సహా మలేసియాలోని ఇతర నగరాలు, సింగపూర్, థాయ్‌లాండ్ వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే మన గగనతలాన్ని దాటాల్సిందే. ఇప్పుడు భారత్ నిషేధం విధిస్తే.. దక్షిణాసియా ప్రాంతాలకు వెళ్లేందుకు చైనా లేదా శ్రీలంక మీదుగా విమానాలను మళ్లించాల్సి ఉంటుంది. అప్పుడు ప్రయాణ–సమయం పెరగడంతో పాటు నిర్వహణ పైనా అదనపు భారం పడుతుంది. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకు పోయిన పాక్ ఎయిర్‌లైన్లకు ఇది మరింత శరాఘాతంగా మారనుంది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీ–వల మన విమానాలకు పాక్ తమ గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత ఎయిర్‌లైన్లు కూడా ప్రత్యామ్నాయ మార్గాల్లో విమానాలు నడుపుతున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో ఆర్థికంగా మనకంటే పాక్‌కే ఎక్కువ నష్టం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటివరకు భారత్ నుంచి పాక్ గగనతలం మీదుగా వారానికి 800లకు పైగా అంతర్జాతీయ విమానాలు రాకపోకలు సాగించేవి. 2019లో పుల్వామా ఉగ్రదాడి అనంతర పరిణామాల నేపథ్యంలో దాదాపు 5 నెలల పాటు– పాక్ తమ గగనతలంలో భారత విమానాలపై ఆంక్షలు విధించింది. దీంతో అప్పట్లో ఆ దేశం 100 మిలియన్ డాలర్ల పైగా నష్టపోయినట్లు సమాచారం.

## అఖిలపక్షానికి రాకుండా
# ఎన్నికల ప్రచారానికా?!

### మోడీ తీరుపై మండిపడ్డ జైరాం రమేశ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29 :** పహల్గాం ఉగ్రదాడిపై అఖిల పక్ష సమావేశానికి ప్రధాని మోడీ గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మండిపడ్డారు. రాబోయే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గనేందుకు ప్రధాని మోడీకి సమయం ఉంది, కానీ అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యేందుకు సమయం లేదని ఎద్దేవా చేశారు. బాధ్యత వహించాల్సి సమయంలో ప్రధాని మోడీ 'గాయబ్' అయ్యారని అంటూ ఆయన సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై ఏప్రిల్ 22న అఖిల పక్షం నిర్వహించాలని డిమాండ్ చేశామని అన్నారు. ప్రధాని విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చారు కానీ, బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని అన్నారు. ప్రధానికి బీహార్ ఎన్నికల పచారంలో ప్రసంగించేందుకు సమయం ఉంది కాని అఖిలపక్ష సమావేశంలో ప్రసంగించేందుకు సమయం లేదని అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని, దీనిలో అంశంపై రాజకీయ ఎజెండా లేదని అన్నారు. మనమంతా ఐక్యంగా ఉన్నామని ప్రపంచానికి చూపించడానికి, ఐక్యంగా ఉండాల్సిన సమయమిదని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు సోమవారం ప్రధాని మోడీ లేఖ రాశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడిని ఆగ్రహానికి గురిచేసింది. ఈ క్లిష్ట సమంయలో,. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా ఉంటామని భారతదేశం చూపాల్సి వుందని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపాదిత పార్లమెంట్ సెషన్ దాడిపై ఉమ్మడి వైఖరిని వ్యక్తీకరించడానికి ఒక వేదికగా ఉంటుందని, పరిస్థితిని ఎదుర్కొనే సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శిస్తుందని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. ఐక్యత, సంఘీభావంపపై ప్రతిపక్షాల నమ్మకాలు ఈతరుణంలో అత్యవసరమని గుర్తించారు.

# హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

### దుబాయ్ మీదుగా పాక్ పకు పయనం

**ప్రజానావ, హైదరాబాద్ :** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వాసుల వీసాలు రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకోవడంతో పాటు, వారు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడంతో హైదరాబాద్‌లో ఉన్నవారు తిరుగు ప్రయాణం కట్టారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు దేశాన్ని విడిచి వెళ్లేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో పాకిస్థానీలు దేశం విడిచి హుటాహుటిన తమ దేశానికి పయనమయ్యారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న పాకిస్థాన్ వాసులను గుర్తించిన పోలీసులు.. వారు వెంటనే నగరం విడిచి పెట్టిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడుతున్నారు. తాజాగా నలుగురు పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడి పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. ఆ నలుగురిలో ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు, మరో బాలుడు ఉన్నారు. వీరంతా కూడా శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుబాయ్ మీదగా పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. నలుగురు పాకిస్తానీలు ఆదివారమే హైదరాబాద్ నుంచి వెళ్ళిపోయారు. తెలంగాణలో మరికొంత పాకిస్తానీలకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులు వెరిఫై చేస్తున్నారు. పాకిస్థానీలకు గడువు ముగింపు ఉండటంతో నిన్నటి వరకు నలుగురు పాకిస్థానీలు వెళ్ళిపోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా.. కేంద్రం ఆదేశాలతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు కమిషనరేట్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే వీరిలో నలుగురు షార్ట్ టర్మ్ వీసాపై ఉన్నారని, మిగిలిన వారందరికీ లాంగ్ టర్మ్ వీసాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన పాకిస్తానీలకు కేంద్రం మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో షార్ట్ టర్మ్ వీసా ఉన్న నలుగురు పాకిస్థానీలను దేశం విడిచి వెళ్లాల్సిందిగా హైదరాబాద్ పోలీసులు నోటీ–సులు జారీ చేశారు. మెడికల్ పరంగా వచ్చిన వారికి కూడా ఈరోజు వరకు గడువు విధించారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అలర్ట్ అయి.. పాకిస్థానీలను గుర్తించి వారిని దేశం విడిచి వెళ్లాల్సిందిగా నోటీసులు జారీ చేశారు. దీంతో నేటితో గడువు ముగియనుండటంతో ఇప్పటికే అనేక మంది పాకిస్థానీలు తమ దేశానికి తిరుగుముఖం పట్టారు.

# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

బుధవారం 30 ఏప్రిల్ 2025 | కరీంనగర్



# ధాన్యం తరలింపునకు ప్రత్యేక చర్యలు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- వేములవాడ నియోజకవర్గంలోని 74 కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ప్రారంభించాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు తదితర అంశాలపై కలెక్టర్, అధికారులతో సమీక్ష



**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం తరలింపులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో యాసంగి సీజన్లో ధాన్యం సేకరణ తరలింపు తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం మంగళవారం సమావేశం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై సమీక్షించారు. ముందుగా జిల్లాలోని ఆయా మండలాల వారిగా ఎంత ధాన్యం ఉత్పత్తి అయిందో వ్యవసాయ అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఐకెపి, పిఎసిఎస్, డిసిఎంఎస్ తదితర కేంద్రాల ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు ఎంత మిల్లులకు తరలించారో ఆరా తీశారు. ఈ నెల 28 వరకు మొత్తం 50 వేల మెట్రిక్ టన్నులు సేకరించామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు ధాన్యం విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులు పడవద్దని సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని గుర్తు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని తరలించేందుకు ఒప్పందం చేసుకున్న లారీల కాంట్రాక్టర్ జిల్లాలోని ఐదు రూట్లలో దాదాపు 500 లారీలు సమకూర్చాల్సి ఉందని తెలిపారు. సదరు కాంట్రాక్టర్ 180 లారీల వరకు సమకూర్చడంతో ధాన్యం తరలింపులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వెల్లడించారు. ఇప్పటికిప్పుడు ధాన్యం తరలింపునకు ప్రత్యామ్నాయంగా జిల్లాలోని వంద లారీలను అలాగే రైస్ మిల్లర్ల పరిధిలోని 50 లారీలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. రుద్రంగి, చందుర్తి, కోనరావుపేట, అలాగే బోయిన్పల్లి, ఇల్లంతకుంట తదితర మండలాల్లో సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని ఆదేశాలు జారీ చేశారు. కూలీల ఇబ్బంది లేకుండా కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేములవాడ నియోజకవర్గంలోని 74 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేసి, వెంట వెంటనే తరలించాలని విప్ అధికారులను ఆదేశించారు.

## రైతులు ఆందోళన చెందొద్దు

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన గ్రామాల్లో వెంట వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని విప్ సూచించారు. రాత్రి వరకు కూడా రైతుల నుంచి ధాన్యం సేకరించాలని ఆదేశించారు. ఆయా శాఖలు సమన్వయంతో పనిచేసి ధాన్యం సేకరించాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించిన తర్వాత ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు. ధాన్యం విక్రయించిన రైతులు సంబంధిత స్లిప్పు పొందిన తర్వాత వారికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. రైస్ మిల్లర్లకు ధాన్యం తరలింపు విషయం అధికారులు చూసుకుంటారని విప్ స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చేత వద్దని భరోసా ఇచ్చారు. రుద్రంగి పరిధిలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని అలాట్ చేసిన రైస్ మిల్లులకు తరలిస్తూనే స్థానిక ఏ.ఎం.సి. గోడౌన్లో కూడా నిల్వ చేయాలని విప్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే తరలించేరా అధికారులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ ఇచ్చేందుకు ముందుకు రాకపోతే అపరాల్ పార్క్ లోని గోదాములు, ఏఎంసీ గోదాంలో దాన్యం విలువ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారని వెల్లడించారు. రైతులు ఈ విషయంలో ఆందోళన చెందవద్దని సూచించారు.

## సన్న వడ్ల సేకరణకు అన్ని ఏర్పాట్లు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో సన్న వడ్లు పండించిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సేకరిస్తుందని తెలిపారు. తమ గ్రామాలు ఏయే మిల్లులకు అలాట్ చేశారో వారు సన్నధాన్యం తరలిస్తారని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి మద్దతు ధరతో పాటుగా బోనస్ కూడా పొందాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు అలాగే గోదాములకు తరలించే ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ వసంత లక్ష్మి, డీఎం రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలీ బేగం, డీసీఓ రామకృష్ణ, డీటీవో లక్ష్మణ్, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఐకేపీ ఏపీఎంలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైతుల చుట్టం.. భూ భారతి చట్టం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజానావ, కోనరావుపేట:** భూభారతి చట్టం రైతులకు చుట్టమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)చట్టం 2025పై అవగాహన సదస్సును కోనరావుపేట మండలం నిజామాబాద్‌లో నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం.. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. భూ భారతి చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇతర మంత్రుల సమక్షంలో చట్ట ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్న కని వాటిని మనం పొందలేక పోయామని పేర్కొన్నారు. గతంలో అసైన్ మెంట్ కమిటి ఉండేదని, ధరణి చట్టం తోపాటినిని తొలగించారని వివరించారు. ధరణి చట్టానికి సరైన ప్రణాళికలు లేకుండా రూపొనిందించారని విమర్శించారు. తాత ముత్తాతలు కొన్న భూమిలును ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్ళకే పట్ట ఉండటంతో రైతులు చాల ఇబ్బందులు ఎదురుకొన్నారని గుర్తు చేశారు. పేద వారికి ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది తమ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,500 సిలిండర్లు సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దశాబ్దాల కల ఎస్సి వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని కార్యక్రమలను అమలు చేసుకోవాలి త్వరలోనే వాటిని అమలు చేసుకుందామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నామని వివరించారు. దీని ద్వారా సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజానావ, కోనరావుపేట:** ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలనీ, తూకం ధాన్యాన్ని త్వరగా తరలించాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు.. నిజామాబాద్ గ్రామంలో ఆధ్వర్యంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో హమాలీలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. హమాలీలకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి అన్ని వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం మర్తన్నపేట, గొల్లపల్లి గ్రామంలో పలు బోర్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. కలెక్టర్ గ్రామస్తులతో మిషన్ భగీరథ నీరు సరఫరా పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోనరావుపేట మండలంలోని మర్దన పేట 2, గొల్లపల్లి 1, మరిమడ్ల 1 నూతన మోటర్లను జిల్లా కలెక్టర్ మంజూరు చేశారు. గొల్లపల్లెలో చేతిపంపులోని నీళ్లను జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ స్వయానా తాగి రుచి చూసారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

కోనరావుపేట మండలం గ్రామంలో నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ పరిశీలించారు. లబ్ధిదారురాలు కలకుంట్ల రమణతో మాట్లాడి ఇల్లు పూర్తయ్యాక వచ్చి ఛాయ్ తాగుతనని తెలిపారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఆదుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు తెలిపారు. తమ చిరకాల వాంఛ నెరవేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, తహసీల్దార్ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో కాంగ్రెస్ పాదయాత్ర



**ప్రజానావ, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్ నుంచి గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్ స్టాండ్ మీదగా లాహరి గ్రాండ్ వరకు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను కాంగ్రెస్ నేతలు మంగళవారం నిర్వహించారు. గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ ఆవిష్కరించారు. అనంతరం లహరి గ్రాండ్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లాస్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ పరిశీలకులు కృష్ణారెడ్డి, ఫక్రుద్దీన్ మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాలా రాజేందర్ రావు, జిల్లా పరిధిలోని అన్ని బ్లాక్, పట్టణ, మండల అధ్యక్షులు, అన్ని మార్కెట్ కమిటీ చైర్మన్లు హాజరయ్యారు.

# కాంగ్రెస్ నేతల కుమ్ములాట

### పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో గందరగోళం
### చీటి ఉమేశ్‌రావుని స్టేజీ దిగి వెళ్లిపోవాలని రగడ

**ప్రజానావ, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశాన్ని సిరిసిల్ల పట్టణ లహరి గ్రాండ్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీటి ఉమేశ్‌రావు సభను ఉద్దేశించి మాట్లాడుతున్న క్రమంలో ఓడిపోతున్న వారికి టికెట్లు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేశారు. దీంతో కేకే మహేందర్ రెడ్డి అనుచర వర్గం ఒక్కసారిగా స్టేజీ వద్దకు దూసుకెళ్లారు. ఏనాడూ పార్టీకి సేవ చేయలేదని ఆందోళనకు దిగారు. నేతలను సముదాయించే వారు వినకపోవడంతో పోలీసులు కలుగజేసుకొని నచ్చజెప్పారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి సభను కొనసాగించారు. రాష్ట్రస్థాయి పరిశీలకుల ఎదుటే నేతలు ఆందోళనకు దిగడం ఈ వార్త జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

# నిరుపేదలకు ఫౌండేషన్ సాయం



**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కనగర్తిలో గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు రూ. వెయ్యి చొప్పున ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఈవో దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు సాయం అందించేందుకు తమ సంస్థ ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు తమ సంస్థ ద్వారా మొదటి విడతలో నిత్యావసర సరుకులు అందిస్తున్నామన్నారు. రెండో విడతలో ఆర్థిక భద్రత కలిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని గ్రామాల్లో తమ కార్యకలాపాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జంగిటి సాగర్, సింగం సురేశ్, దడిగే తిరుపతి, బత్తుల రవి, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారం

### 10 మందిపై కేసు నమోదు.. రూ. 11 లక్షల నగదు, డాక్యుమెంట్స్ సీజ్

**ప్రజానావ, ఆసిఫాబాద్ :** అక్రమ వడ్డీ వ్యాపారం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలో అధిక వడ్డీ వసూలు చేస్తూ వ్యాపారం చేస్తున్న పలువురి ఇండ్లలో ఉదయం 5 గంటల నుండి సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు, వారి నుండి రూ.11 లక్షల రూపాయలు సీజ్ చేసినట్లు ఏఎస్పీ తెలిపారు. వీరి నుండి చెక్కులు, ల్యాండ్ డాకుమెంట్స్, బాండ్ పేపర్స్, ప్రామిసరీ నోట్స్, ఏటీఎం కార్డ్స్ సీజ్ చేశారు. ఇలా అక్రమ వడ్డీ వ్యాపారం లేదా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సోదాల్లో ఆసిఫాబాద్ సబ్ డివిజన్‌లోని సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో ఆలయ రోడ్డు విస్తరణ సర్వే పూర్తిచేయాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజానావ, సిరిసిల్ల:** ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీంల ద్వారా సర్వే చేసి అందించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని ఏప్రిల్ చివరినాటికి సర్వే పూర్తిచేసి ప్రతిపాదనలు భూ సేకరణ తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈఈ ఆర్అండ్‌బీ రమణయ్య, ఈఈ మిషన్ భగీరథ జానకి, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలపై అవగాహన



**ప్రజానావ, తాండూర్:** తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేచిని గ్రామంలో మంగళవారం తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కళాశాల బృందం మూడనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ కుమారస్వామి మాట్లాడుతూ ప్రజల రక్షణ భద్రత పోలీస్ బాధ్యత అని, గ్రామంలోకి కొత్త వ్యక్తులకు చోటు ఇవ్వొద్దని, ఎవరైనా షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు ముందస్తు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని గంజాయి ,మద్యం, డ్రగ్స్ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనన్నారు. ఆత్మహత్యలు, మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, అసాంఘిక దురాచారాలు గంజాయి తదితర అంశాలపై కళా బృందం వివరించింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవి సమ్మేళనానికి రాధాకృష్ణ చారి ఎంపిక



**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** తెలుగు భాషకు పట్టాభిషేకం పేరుతో హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో మే 8 తేదీన నిర్వహించే అంతర్జాతీయ కవి సమ్మేళనంకు జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి రచయిత, జర్నలిస్ట్ చిలుకూరి రాధాకృష్ణ చారి ఎంపికయ్యారు. తెలుగు భాష చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్ ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కవి సమ్మేళనంలో కవిత గానం చేసేందుకు ఆహ్వానం అందుకున్న రాధాకృష్ణను నవ జ్యోతి సాంస్కృతిక సంస్థ స్థాపక అధ్యక్షులు దండనాయకుల సురేష్ కుమార్ , అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు , ప్రతినిధులు డి రామారావు , సాయిని రాజశేఖర్ , ముప్పు శేఖర్ అభినందించారు.

## యువత క్రీడల్లో రాణించాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు



**ప్రజానావ, వాంకిడి:** యువత క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాదరావు అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతలకు మంగళవారం ఆయన బహుమతులు ప్రదానం చేశారు. రూ.20,222 మొదటి బహుమతిని ఎడవల్లి జట్టు, రూ.10,222 రెండో బహుమతిని అంజనివీరా జట్టు సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు చదువుతోపాటు, క్రీడలపై మక్కువ చూపాలన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నారాయణ గుర్నులే, ఎస్సై ప్రశాంత్, అఖిల భారత మాలి మహా సంఘం జిల్లా అధ్యక్షులు మెంగజీ గున్నులే, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మండోకర్ అనిల్, యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ దాదాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్, నగా భూషణ్, సెండే హనుమంతు, క్రిస్నా,మాజీ ఉప సర్పంచ్, గ్రామ పటేల్ దివాకర్బెండరే, మల్లయ్య,పాండు , నిర్వాహకులు విటల్ గురనులే, బండారి శ్రీహరి, వడై రామచందర్, బెండరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# మా సమస్యలు పరిష్కరించండి

## ఇందిరా పార్క్ వద్ద టాప్రా ఆధ్వర్యంలో ధర్నా




**ప్రజానావ, హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్య పరిష్కారం కోసం మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ ( టాప్రా) ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా విశ్రాంత ఉపాధ్యాయ సంఘాల జిల్లా కన్వీనర్ మల్లారపు పురుషోత్తం మాట్లాడుతూ 2024 మార్చి నుంచి పదవి విరమణ ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను ఇంతవరకు విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విరమణ పొందిన అనంతరం వచ్చే బెనిఫిట్స్ పై ఆశలు పెట్టుకొని అప్పులు చేసి ఆడపిల్లల పెళ్లిలు చేయడం, ఇల్లు కట్టుకోవడం చేశామన్నారు. తీసుకొచ్చిన డబ్బులు వడ్డీతో సహా తడిసి మోపెడయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదే మాదిరిగా ప్రభుత్వం ఐదు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలని, పీఆర్సీ నివేదిక తెప్పించుకొని 1-7-2023 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఈహెచ్ఎస్ కింద హెల్త్ కార్డులపై గరిష్ట పరిమితి లేని నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు డీ. పరమేశ్, జే. ప్రకాశ్‌రావు, పీ. ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం మేరకు ఉపాధి పనులు చేపట్టాలి



**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం, గ్రామంలో మంగళవారం కోనరావుపేట ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయాలని సూచించారు.నాగారం గ్రామంలో పని జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పథకం కింద మంజూరైన పనులు సంబంధించి పనులు అమలు చెల్లింపు వివరాలు సమక్షించి అన్ని వివరాలు కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఉపాధి హామీ నిధుల్లో 60% వ్యవసాయ అనుబంధ పనులు కేటాయించాలన్నారు. మాస్టర్ రోల్ ను పరిశీలించి అన్ని రిజిస్టర్ స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని పనులు పురోగతి చెందిన వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్కుతెలిపారు. నాగారం పెద్ద చెరువులో జరుగుతున్న ఫిష్ పాండ్ పనుల నాణ్యత పరిశీలించి ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందు లేకుండా తాగునీరు ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని అన్నారు. ఇక్కడ టెక్నికల్ అసిస్టెంట్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బుర్రవేణిపద్మ,మెట్లు మేకల రమేష్, కొమ్ము శేఖర్, బొమ్మన వెంకటేశ్వరరావు, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై యువతకు అవగాహన కల్పించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీ గీతే



**ప్రజానావ, ఎల్లారెడ్డి పేట:** మత్తు పదార్థాలపై గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీ గీతే పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు నమ్మకం, భరోసా కలిగించాలన్నారు. స్టేషన్ పరిసరాలు, రికార్డులు, పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల వివరాలతోపాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు,స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలతోపాటు సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా రౌడీ, హిస్టరీ షీటర్లతోపాటు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై అరా తీయాలన్నారు. మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై గ్రామాల్లో ప్రజలకు, యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. అధికారులకు, సిబ్బందికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ఇక్కడ డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# సైబర్ నేరాల ఛేదనకు ప్రత్యేక సైబర్ శిక్షణ తరగతులు

ఎస్పీ మహేశ్ బీ గితే




**ప్రజానావ, సిరిసిల్ల:** డీజీపీ జితేందర్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పరిశోధనలో ఉపయోగించాల్సిన అంశాలపై సైబర్ నిపుణులతో కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, సిద్దిపేట జిల్లాల సిబ్బంది, అధికారులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ మహేశ్ బీ గితే హాజరై శిక్షణ మాట్లాడారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నిత్య విద్యార్థిగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాజంలో జరిగే మోసాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు ఎక్కువగా సైబర్ నేరాల బారిన పడుతున్న నేపథ్యంలో సిబ్బంది, అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ నేరాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సైబర్ మోసాలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను దుర్వినియోగం చేస్తూ మోసాలకు పాల్పడే నేరగాళ్లకు శిక్ష పడడంతో డిజిటల్ సాక్ష్యాధారాలు ప్రధాన పత్ర పోషిస్తాయన్నారు. సైబర్ నేరం జరిగినప్పుడు ఫిర్యాదు నమోదు నుంచి డిజిటల్ ఆధారాలు సేకరణ, విశ్లేషణ మొదలగు అంశాలపై సైబర్ నిపుణులు ఇచ్చిన శిక్షణ సద్వినియోగం చేసుకొని సైబర్ నేరస్థులకి శిక్షలు పడేవిధంగా కృషి చేయాలన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేసే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్లలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. భౌతిక పోలీసింగ్ తో పాటు డిజిటల్ పోలీసింగ్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ, శిక్షణ కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, భీమా కృష్ణ నాయక్, అఖిలేశ్‌రావుతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
బుధవారం 30 ఏప్రిల్ 2025 | కరీంనగర్ | 7




# కేకేఆర్ ప్లే ఆఫ్స్ ఆశలు సజీవం..

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు మరో ఓటమి ఎదు రైంది. మంగళవారం సొంతగడ్డపై కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు.. 14 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. దీంతో పా యింట్స్ టేబుల్‌లో నాలుగో ప్లేసుకే పరిమితమైంది. అటు ఈ టోర్నీలో నాలుగో విజయం సాధించిన డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్.. ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉ ంచుకుంది. ఐపీఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందామని ఢిల్లీ క్యాపిటల్స్ పెట్టుకున్న ఆశలపై.. డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ నీళ్లు చల్లింది. మంగళవారం (ఏప్రిల్ 29) ఢిల్లీ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన కేకేఆర్.. ఢిల్లీ ముందు 205 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. అనంతరం ఢిల్లీ.. 190 రన్స్ వద్దే ఆగిపోయింది. దీంతో ఈ టోర్నీలో వరుసగా రెండో ఓటమిని చవిచూసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ అక్షర్ పటేల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్లంతా సమష్టిగా రాణించారు. ముఖ్యంగా రహ్మనుల్లా గుర్బాజ్ (12 బంతుల్లో 26 రన్స్), సునీల్ నరైన్ (16 బంతుల్లో 27 రన్స్), అజింక్య రహానే (14 బంతుల్లో 26 రన్స్), రఘువంశీ (32 బంతుల్లో




44 పరుగులు), రింకూ సింగ్ (25 బంతుల్లో 36 రన్స్) సత్తా చాటారు. దీంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 204 రన్స్ స్కోరు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3, విప్రాజ్ నిగమ్ 2, అక్షర్ పటేల్ 2, దుశ్మంత చమీర 1 వికెట్ పడగొట్టారు.

### ఢిల్లీకి మరో ఓటమి

**ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్**

అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా వికెట్లు కోల్పోయింది. అయితే ఫాఫ్ డుప్లెసిస్ (45 బంతుల్లో 62 రన్స్) అక్షర్ పటేల్ (23 బంతుల్లో43 రన్స్) పోరాడటంతో మళ్లీ పోటీలోకి వచ్చింది. ఆ తర్వాత వీరిద్దరూ ఔట్ కావడంతో కేకేఆర్ మళ్లీ మ్యాచ్‌లోకి వచ్చింది. చివర్లో విప్రాజ్ నిగమ్ (19 బంతుల్లో 38 రన్స్) మెరుపులు మెరిపించినా.. అవి ఓటమి అంతరాన్ని తగ్గించాయే తప్పి ఓటమిని తప్పించలేకపోయాయి. సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి కీలక సమయంలో వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపుతిప్పారు. దీంతో 20 ఓవర్లలో ఢిల్లీ 190/9కి పరిమితమైంది. కేకేఆర్ బౌలర్లలో సునీల్ నరైన్ 3, వరుణ్ చక్రవర్తి 2, అంకుల్ రాయ్ 1, వైభవ్ అరోరా 1, ఆండ్రీ రసెల్ 1 వికెట్ తీశారు. ఈ ఫలితంతో టేబుల్ టాప్‌లోకి వెళ్లాలన్న ఢిల్లీ క్యాపిటల్స్ ఆశలు నెరవేరలేదు. ఆ జట్టు నాలుగో స్థానంలోనే ఉంది. కేకేఆర్ 10 మ్యాచ్‌లలో నాలుగింట్లో గెలిచి.. ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది.

## వైభవ్ ఖాతాలో పలు ప్రపంచ రికార్డులు



**జైపూర్:** గుజరాత్ టైటాన్స్ పై మెరుపు సెంచరీ సాధించిన రాజస్థాన్ రాయల్స్ టీనేజర్ వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 101, 7 ఫోర్లు, 11 సిక్సర్లు) పలు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టాడు. టీ20 ఫార్మాట్లో అత్యంత పిన్న వయసులో సెంచరీ చేసిన ప్లేయర్ గా నిలిచాడు. గుజరాత్ పై 14 ఏళ్ల 32 రోజుల వయసులో సెంచరీ చేసిన వైభవ్.. గతంలో ఇండియాకే చెందిన విజయ్ జోల్ (18 ఏళ్ల 118 రోజులు) పేరిట ఉ న్న రికార్డును తిరగ రాశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో భాగంగా మహారాష్ట్ర తరపున విజయ్ ఈ సెంచరీని సాధించాడు. భారీ తేడాతో ఈ రికార్డును వైభవ్ కొల్లగొట్టడం విశేషం. దాదాపు 4 ఏళ్ల 86 రోజుల తేడాతో ఈ రికార్డ్నను తన కైవసం చేసుకున్నాడు. అలాగే ఐపీఎల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఇండియన్ ప్లేయర్ గాను వైభవ్ రికార్డులకెక్కాడు. కేవలం 35 బంతుల్లో సెంచరీ చేసిన వైభవ్.. గతంలో యూసుఫ్ పఠాన్ (37 బాల్స్) ముంబై ఇండియన్స్ పై చేసిన రికార్డును తిరగ రాశాడు. ఓవరాల్ గా ఈ అత్యంత ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది. ఇక ఐపీఎల్లో అత్యంత పిన్న వయస్కులో సెంచరీ చేసిన రికార్డును కూడా వైభవ్ తన ఖాతాలో వేసుకున్నాడు. గతంలో ఈ రికార్డు మనీశ్ పాండే (19 ఏళ్ల 253 రోజులు) పేరిట ఉ ండేది. తాజా ప్రదర్శనతో ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే టీ20ల్లో ఫిఫ్టీ చేసిన యంగెస్ట్ ప్లేయర్ గాను రికార్డులకెక్కాడు. గతంలో ఈ రికార్డు అఫ్గానిస్థాన్ మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ కుమారుడు మసన్ ఐసాకిల్ పేరిట ఉండేది. తను 15 ఏళ్ల 360 రోజుల వయసులో ఆఫ్గాన్ లోకల్ లీగ్ అయిన స్పాగీజా లీగ్ లో ఈ రికార్డును నమోదు చేశాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సూర్యవంశీ.. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో ఒక్కసారిగా టాప్ గేర్ లోకి వెళ్లాడు. వెటరన్ ఇషాంత్ శర్మ బౌలింగ్ లో ఏకంగా 28 పరుగులు సాధించాడు. ఇందులో మూడు సిక్సర్లు, 2 ఫోర్లు ఉండటం విశేషం. ఇక ఆ 10వ ఓవర్ వేసిన అరంగేట్ర ఆటగాడు కరీం జనత్ వేసిన ఓవర్లో ఏకంగా 30 పరుగులు పిండుకున్నాడు. ఇక 35 బంతుల్లో సెంచరీ చేశాక ఆఖరికి ప్రసిధ్ కృష్ణకు వికెట్ సమర్పించుకున్నాడు. మొత్తం మీద ఈ మ్యాచ్ ద్వారా రాయల్స్ తిరిగి విజయాల బాట పట్టింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (50 బంతుల్లో 84, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. మహీషా తీక్షణకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం సూర్యవంశీ జోరుతో ఛేదనలో రాయల్స్ కేవలం 15.5 ఓవర్లలో 2 వికెట్లకు 212 పరుగులు చేసి సునాయాస విజయం సాధించింది.



## పృథ్వీషా ఐకాన్ ప్లేయర్‌గా ఎంపిక

**న్యూఢిల్లీ:** పృథ్వీషా.. ఒకప్పుడు టీమిండియా రైజింగ్ స్టార్‌గా పరిగణించబడ్డాడు. రాబోయే రోజుల్లో పృథ్వీషా భారత జట్టుకు కీలక బ్యాటర్ అవుతాడని.. భారత జట్టుకు కూడా నాయకత్వం వహిస్తాడని భావించారు. కానీ పేలవమైన ఫామ్, ఫిట్‌నెస్ పృథ్వీని వెనక్కి లాగేశాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో పృథ్వీ షాను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయలేదు. కానీ ఇప్పుడు మరో లీగ్ పృథ్వీ షాకు మద్దతు ఇచ్చింది. ఆ లీగ్ అతడిని ఏకంగా ఐకాన్ ప్లేయర్‌గా మార్చింది. ప్రస్తుతం దేశంలో ఐపీఎల్ తరహాలో ప్రతి రాష్ట్రం టీ20 లీగ్‌లను నిర్వహిస్తున్నాయి. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా ఒక టీ20 లీగ్ ను నిర్వహిస్తోంది. దీన్ని ముంబై టీ20 లీగ్ అని పిలుస్తారు. ఈ లీగ్ మూడో సీజన్ ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ తర్వాత ప్రారంభమవుతుంది. పృథ్వీషా ఈ లీగ్ ఐకాన్ ప్లేయర్‌గా ఎంపికయ్యాడు.ముంబై టీ20 లీగ్‌లో మొత్తం 8 మంది ఆటగాళ్లను ఐకాన్ ప్లేయర్లుగా ఎంపిక చేశారు. ఇందులో పృథ్వీషాతో పాటు సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్, అజింక్యా రహానే, సర్ఫరాజ్ ఖాన్, శార్దూల్ ఠాకూర్, శివమ్ దూబే, తుషార్ దేశ్ పాండే పేర్లు ఉన్నాయి. ఈ లీగ్‌లో 8 ఫ్రాంచైజీలు ఉన్నాయి. ప్రతి ఫ్రాంచైజీ తన కోసం ఒక ఐకాన్ ఆటగాడిని ఎంచుకుంటుంది. ఈ లీగ్ వేలం తేదీలను ముంబై క్రికెట్ అసోసియేషన్ త్వరలో ప్రకటించనుంది. ఈ లీగ్ ఆరు సంవత్సరాల తర్వాత తిరిగి వస్తోంది. ఇది మూడో సీజన్ కావడం గమనార్హం. లీగ్ చివరి సీజన్ కొవిడ్ కంటే ముందే జరిగింది. ఈ లీగ్‌లో చాలా మంది కళ్లు పృథ్వీషా పైనే ఉంటాయి. పృథ్వీషా టీమిండియాలోకి తిరిగి రావాలని కోరుకుంటున్నాడు. ఈ లీగ్ పృథ్వీషాకు తన కెరీర్ ప్రారంభ రోజుల్లో కనిపించిన ప్రతిభ ఇంకా ఉందని నిరూపించుకోవడానికి అవకాశం ఇస్తుంది. పృథ్వీషాకు టీమిండియాలోకి తిరిగి రావాలంటే అంత సులభమేమీ కాదు. కానీ అతడికి ఇంకా తలుపులు పూర్తిగా మూసుకుపోలేదు. కానీ పృథ్వీషా తిరిగి రావాలంటే అసాధారణంగా రాణించాల్సి ఉంటుంది. అప్పుడే మళ్లీ టీమిండియాలోకి వచ్చే అవకాశాలు ఉంటాయి. ముంబై టీ20 లీగ్ మే 26 నుంచి జూన్ 8 వరకు వాంఖడే స్టేడియంలో నిర్వహించబడుతుంది

## బాల్‌ను చూసి మాత్రమే ఆడతా

- ఇది చాలా మంచి అనుభూతి
- రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ




**జైపూర్:** ఐపీఎల్ టీమ్ రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వైభవ్ సూర్యవంశీ కేవలం 35 బంతుల్లోనే సెంచరీ సాధించి ఔరా అనిపించిండాడు. క్రిస్‌గేల్ తర్వాత అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. మహ్మద్ సిరాజ్, ఇషాంత్ శర్మ వంటి బౌలర్లును ఎదుర్కొని ధాటిగా ఆడాడు. దీంతో ఈ 14 ఏళ్ల కుర్రాడు కనబర్చిన ప్రతిభ సర్వత్రా పశంసలు అందుకుంటోంది. సచిన్ తెందూల్కర్, హర్భజన్ సింగ్ వంటి మాజీలు సైతం ఈ కుర్రాడిని అభినందిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ స్పందించాడు. ఇది చాలా మంచి ఫీలింగ్ అని చెప్పాడు. ఐపీఎల్‌లో సెంచరీ చేయాలన్న కల ఇప్పుడు సాకారమైందని అన్నాడు.''ఇది చాలా మంచి అనుభూతి. ఇది ఐపీఎల్‌లో నా తొలి సెంచరీ. ఇది నా మూడో ఇన్నింగ్స్. టోర్నమెంట్‌కు ముందు చేసిన ప్రాక్టీస్ ఫలితం ఇక్కడ కనిపించింది. నేను బంతిని చూసి ఆడతాను. జైస్వాల్‌తో బ్యాటింగ్ చేయడం బాగుంది. అతడు నాకు ఏమి చేయాలో చెబుతాడు. పాజిటివ్‌గా ఆలోచించేలా చేస్తాడు. ఐపీఎల్‌లో సెంచరీ సాధించడం నాకు కల. అది ఇప్పుడు నేరవేరింది. నాకు భయం లేదు. నేను పెద్దగా ఆలోచించను. కేవలం నేను ఆడటంపైనే దృష్టి పెడతాను'' అని వైభవ్ సూర్యవంశీ చెప్పాడు. వైభవ్ ఐపీఎల్ అరంగేంట్రంతోనే చరిత్ర సృష్టించాడు. ఫస్ట్ మ్యాచ్‌లో ఫస్ట్ బాల్‌నే సిక్స్ బాదాడు. దీంతో అతి పిన్న వయసు (14 ఏళ్ల 23 రోజులు)లో ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. తాజాగా 14 ఏళ్ల 32 రోజులకే ఐపీఎల్‌లో సెంచరీ చేసిన అతిపిన్న వయస్కుడిగా మరో చరిత్ర సృష్టించాడు. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరుగి మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు వైభవ్. తుది జట్టులో చోటు దక్కకపోయినా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్‌కు దిగాడు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సుగా మలిచాడు. బిహార్‌కు చెందిన ఈ కుర్రాడు గతేడాది మెగా వేలంలో రూ.1.10 కోట్ల ధర పలికాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పోటీపడి మరీ అతన్ని రాజస్థాన్ రాయల్స్ దక్కించుకుంది. వేలంలో అమ్ముడుపోయిన అతిపిన్న వయసు ఆటగాడిగానూ వైభవ్ రికార్డు సృష్టించాడు.

## శ్రీవారి సేవలో టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్

**తిరుమల:** టీమిండియా మాజీ పేసర్ శ్రీశాంత్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొన్నాడు శ్రీశాంత్. ఈ సందర్భంగా ఆలయంలోని వేద పండితులు శ్రీశాంత్ కుటుంబ సభ్యులకు వేదశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే పట్టు వస్త్రాలతో శ్రీశాంత్ దంపతులను సత్కరించారు. ఇక దర్శనానంతరం బయటకు వచ్చిన శ్రీశాంత్ తో ఫొటోలు దిగేందుకు భక్తులు పోటీ పడ్డారు.ఇక ఆలయం వెలుపల శ్రీశాంత్ మీడియాతో మాట్లాడుతూ%ొ% కుటుంబ సభ్యులతో . శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉ ందని అన్నాడు.ఇక ఐపీఎల్-2025పై స్పందిస్తూ చిన్న వయస్సులో వైభవ్ సూర్య వంశి అద్భుతమైన రీతిలో పరుగులు సాధిస్తున్నారని ప్రశంసలు కురిపించాడు. కామెంట్రీ బాక్స్ నుంచి ఆ మ్యాచ్ చూస్తూ ఉండటం చాలా ఆనందాన్ని ఇచ్చిందన్నాడు శ్రీశాంత్.



## సూర్యవంశీ శతకంపై తండ్రి సంతోషం

### ద్రవిడ్, సపోర్ట్ స్టాఫ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు





**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ శతకం సాధించడంపై అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ సంతోషం వ్యక్తం చేశారు. రాజస్థాన్ రాయల్స్ జట్టుతో పాటు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, సపోర్ట్ స్టాఫ్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సహకారంతోనే తన కొడుకు కల నెరవేరిందని చెప్పారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(38 బంతుల్లో 7 ఫోర్లు, 11 సిక్సర్లతో 101) విధ్వంసకర శతకంతో చెలరేగిన విషయంతో తెలిసిందే.35 బంతుల్లో సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్నవయస్కుడిగా వైభవ్ వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. సూర్యవంశీ ధాటికి 210 పరుగుల భారీ లక్ష్యాన్ని రాజస్థాన్ రాయల్స్ 25 బంతులు మిగిలి ఉండగానే చేధించి 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ సీజన్‌లో 5 వరుస పరాజయాల తర్వాత విజయాన్నందుకుంది. ఈ సెంచరీతో సూర్యవంశీ పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది.వైభవ్ సూర్యవంశీ సక్సెస్ వెనుక అతని తండ్రి సంజీవ్ సూర్యవంశీ శ్రమ ఎంతో ఉంది. వైభవ్‌ను క్రికెటర్‌గా తీర్చిదిద్దేందుకు తనకు ఉన్న పొలాన్ని కూడా అమ్మేశారు. ఆ త్యాగానికి ఫలితం దక్కడంతో ఆయన ఆనందానికి హద్దే లేకుండా పోయింది. బిహార్ క్రికెట్ అసోసియేషన్ షేర్ చేసిన వీడియోలో.. తన కొడుకు కెరీర్‌కు సహకరించిన వారికి సంజీవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.'వైభవ్ తన సెంచరీతో మా ఊరు, మా రాష్ట్రం బిహార్‌తో పాటు యావత్ దేశం గర్వపడేలా చేశాడు. మాకు ఇంతకన్నా సంతోషం లేదు. ఈ సెంచరీని మేం సెలెబ్రేట్ చేసుకుంటున్నాం. గత మూడు-నాలుగు నెలలుగా వైభవ్ ఆటపై పని చేసిన రాజస్థాన్ రాయల్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నాను. అలాగే వైభవ్ ఆటను మరింత మెరుగుపర్చిన హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు సపోర్ట్ స్టాఫ్‌కు నా కృతజ్ఞతలు. వైభవ్ కూడా చాలా కష్టపడ్డాడు. దాని ఫలితమే ఈ సెంచరీ. బిహార్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాకేష్ తివారికి కూడా ధన్యవాదాలు. పిన్న వయసులోనే బిహార్ దేశవాళీ టీమ్‌కు ఎంపిక చేసి తుది జట్టులో ఆడే అవకాశం ఇచ్చారు.'అని సంజీవ్ సూర్యవంశీ చెప్పుకొచ్చాడు.తన తల్లిదండ్రుల కారణంగానే తాను ఈ స్థాయిలో ఆడుతున్నానని వైభవ్ సూర్యవంశీ తెలిపాడు. తన ఆట కోసం తన తండ్రి పనిని వదులుకు న్నాడని, తన అన్న ఆ బాధ్యతలు చేపట్టాడని చెప్పాడు. ఇల్లు గడవడానికి కష్టమైనా.. తన తండ్రి అండగా నిలిచాడని సూర్యవంశీ పేర్కొన్నాడు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

8 | కరీంనగర్ | బుధవారం 30 ఏప్రిల్ 2025






## ఎన్టీఆర్-నీల్ కాంబినేషన్2026 జూన్ రిలీజ్ అంటూ ప్రకటన

ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ ఈ కాంబినేషన్లో సినిమా అనగానే అంచనాలు ఆకాశాన్నంటాయి. కెజియఫ్, సలార్ సినిమాల తర్వాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడం ఒకటైతే ఇది ఆయన డ్రీమ్ ప్రాజెక్ట్ అవడం టైగర్ ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాలు టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తో పాటు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కన్నడ భామ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తుండగా రవి బస్రుర్ సంగీతం అంస్తున్నారు.కాగా ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని పూజా కార్యక్రమాలు నిర్వహించిన రోజు ప్రకటించారు మేకర్స్. కానీ అనుకోని కారణాల కారణంగా షూటింగ్ వాయిదా పడుతూ వస్తుండడం, మధ్యలో వార్ 2కు ఆగస్టులో ప్రమోషన్స్ కోసం డేట్స్ ఇవ్వాల్సి ఉండడం వంటి కారణంగా ఈ సినిమా సంక్రాంతికి రాదు అనే వాదనలు వినిపించాయి. ఆ వాదనలకు తెరంచుతూ న్యూ రిలీజ్ డేట్ ను ప్రకటించారు మేకర్స్. 2026 జూన్ 25న ఎన్టీఆర్ నీల్ సినిమాను రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేసారు. అలాగే యంగ్ టైగర్ పుట్టిన రోజు కానుకగా మే 20న న ఎన్టీఆర్, నీల్ సినిమా గ్లిమ్స్ రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వారం క్రితం యంగ్ టైగర్ ఈ సినిమా సెట్స్ లో పాల్గొన్నారు.

## హిట్-3తో వస్తున్న నాని

హ్యాట్రిక్ హిట్స్‌తో మంచి జోష్ మిదున్నాడు నాని. దసరా, సరిపోదా శనివారంతో హండ్రెడ్ క్రోర్ హీరోగా ఛేంజయిన న్యాచురల్ స్టార్ నుండి వస్తోన్న చిత్రం హిట్ 3. ఇప్పటి వరకు నాని కెరీర్‌లోనే మోస్ట్ వయెలెంట్ పిక్చర్‌గా రాబోతుం. మే 1న థియేటర్లలోకి వచ్చేస్తున్నాడు అర్జున్ సర్కార్. ఇప్పటి వరకు ఈ సిరీస్ నుండి వచ్చిన టూఫిల్మ్స్ మంచి హిట్ కొట్టడంతో పాటు నాని హీరో కావడంతో హిట్ 3పై భారీ అంచనాలున్నాయి. అయితే హిట్ 3కి టఫ్ కాంపిటీషన్ ఇచ్చేందుకు హాలీవుడ్ తో పాటు కోలీవుడ్ చిత్రాలు వచ్చేస్తున్నాయి. సంక్రాంతి సీజన్ తర్వాత ఇప్పటి వరకు డ్రై సీజన్ నడిచిం. కొన్ని అడపా దడపా చిత్రాలు కొన్ని డబ్బింగ్ మూవీస్ సందడి చేశాయి. ఏప్రిల్ మొత్తం బాక్సాఫీస్ డల్ అయ్యిం. ఇప్పడు మేలో వచ్చే సినిమాలపైనే హోప్స్. మేడేన వచ్చేస్తున్నాడు నాని. ఇదే సినిమాను పాన్ ఇండియా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేస్తున్నారు. అయితే సౌత్, నార్త్ బెల్టులో హిట్ 3తో కొన్ని సినిమాలు పోటీపడుతున్నాయి. ముందుగా సూర్య.. హిట్ 3కి పోటీగా రెట్రోను మల్టీ లాంగ్వేజ్‌లో సినిమాను దింపుతున్నాడు. అలాగే టూరిస్ట్ ఫ్యామిలీ తమిళనాడులో రెట్రోతో పాటు హిట్ 3కి పోటీగా రాబోతుం. హిందీ బెల్ట్‌లో చూస్తే సీనియర్లు అజయ్ దేవగన్ 2018లో వచ్చిన సక్సెస్ ఫుల్ మూవీ రైడ్‌కు సీక్వెల్‌గా రైడ్ 2 మే 1న రిలీజ్ చేస్తున్నాడు. సంజయ్ దత్ ది భూత్నీ కూడా అదే రోజు భయపెట్టేందుకు వస్తోం. ఈ సినిమాలకే పిచ్చ కాంపిటీషన్ ఉంటే హాలీవుడ్ నుండి ధండర్ బోల్ట్స్ వివిధ భాషల్లో రిలీజౌతుం. ఇంత టఫ్ కాంపిటీషన్ ఉన్నప్పటికీ.. డేర్ చేసి వస్తున్నాడు నాని. ఇప్పటికే విపరీతమైన ప్రమోషన్లను చేసిన న్యాచురల్ స్టార్. వీటికి తోడు ఐపీఎల్ ఉండనే ఉంది. మరీ ఇన్ని అవరోధాలను దాటుకుని నాని హిట్3 ఎలాంటి హిట్ కొడతాడో చూడాలి.






## వరుణ్ తేజ్-మేర్లపాక కాంబోలో మూవీ

బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్స్ తో డౌన్ ఫాల్ లో ఉన్నాడు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్. ఎన్నో ఆశలు పెట్టుకున్న మట్కా మొదటి ఆటకే మకాం సర్దేసిం. దీంతో కాస్త గ్యాప్ తీసుకుని కథలపై దృష్టి పెట్టిన ఈ మెగా హీరో యంగ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో సినిమా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు కొరియన్ కనకరాజ్ అనే క్రేజీ టైటిల్ ఫిక్స్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్ లోని ఆచార్య సెట్ లో జరుగుతుం. సినిమాలో వచ్చే ఐటమ్ సాంగ్ కోసం అక్కడ నిర్మించిన ప్రత్యేక సెట్స్ లో సాంగ్ షూట్ చేస్తున్నారు. ఈ కోసం హాట్ బ్యూటీని రంగంలోకి ంపుతున్నారు. హుషారు, బంగార్రాజు వంటి సినిమాలలో మెప్పించిన దక్షా నాగర్కర్ కొరియన్ కనకరాజ్ లో వరుణ్ తేజ్ తో కలిసి ఆడిపాడనుం. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న వరుణ్ తేజ్ ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వలని భావిస్తున్నాడు. ఈ సినిమా కోసం వరుణ్ తేజ్ తైక్వాండో లో ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. వరుణ్ తేజ్ కెరీర్ లో 15వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అంస్తున్నాడు. మరి వరుణ్ ఆశను మేర్లపాక గాంధీ నెరవేరుస్తాడో లేదో రానున్న రోజుల్లో తెలుస్తుంది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

**విలేకరులు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాల్లో వెలువడుతున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో
పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మండలాల్లో, పట్టణంలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.

మండలాల్లో, అర్బన్, పట్టణ కేంద్రాల్లో
పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్

స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు
కనీస అర్హత డిగ్రీ ఉండాలి

నోట్: 'ప్రజానావ' సంస్థ పేరుతో ఎవరైనా
బెదిరింపులకు పాల్పడితే యాజమాన్యం దృష్టికి తీసుకొస్తే
కఠినచర్యలు తీసుకుంటాం

9676667020, 7288825681

Indane SAFE.RELIABLE.CONVENIENT
IndianOil

**శ్రీ భువనేశ్వరీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ**

Chhotu
5 కేజీల ఇండెన్ FTL సిలిండర్
- అడ్రస్‌తో పనిలేదు..
- ఏదైనా అమ్మకం పాయింట్ వద్ద రీఫిల్ చేసుకోవచ్చు

నగరానికి కొత్తగా వచ్చారా? అయితే మీ కొత్త సహచరుడికి హాలో చెప్పండి..

కూరగాయల మార్కెట్, వేములవాడ.
ఫోన్; 08723-238989.

మా వద్ద ఫైర్ బాల్స్ లభించును

వి. కిషోర్

మున్నా 2 కేజీ సిలిండర్, ఇప్పుడు అతి తక్కువ ధరలో..
MUNNA
అన్నీ కొత్త 2 కేజీల ఇండెన్ FTL సిలిండర్
అడ్రస్‌తో పనిలేదు..
త్వరగా అందుబాటులో..
సరసమైన ధరలో..

మీ వద్ద ఉన్న ఐరన్ సిలిండర్లు తీసుకొని ఫైబర్ సిలిండర్లు ఇవ్వబడును
గమనిక: మా వద్ద సురక్ష ట్యూబ్స్ లభించును

Cylender : మా వద్ద 2 కేజీల మున్నా, 5 కేజీల చోటు సిలిండర్లు (FTL) అందుబాటులో ఉన్నవి..

Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**